816) లలిత

ప॥ పరమ పురుషుడు గోపాల బాలుడైనాడు। మురహరుడు యెదుట ముద్దుగారీనిదివో॥

చ॥ వేదపురాణాలలో విహరించేదేవుడు। ఆదిమూలమైనట్టి అల బ్రహ్మము।

************************************************************************************************



************************************************************************************************

శ్రీదేవి పాలిటి చెలగే నిధానము।సేదదేరి యశోదకు శిశువాయ నిదివో॥

చ॥ మొక్కేటి నారదాదుల ముందరి సాకారము। అక్కజపు జీవులలో అంతర్యామి।
గక్కన బ్రహ్మకొడుకుగా గన్న పరమము। అక్కరతో వెన్నముచ్చై ఆటలాడీ నిదివో॥

చ॥ దేవతలగాచుటకు దిక్కైన విష్ణుడు। భావములు ఒక్కరూపైన భావతత్త్వము।
శ్రీవేంకటాద్రిమీద చేరియున్న ఆ వరదుడు।కైవసమై గొల్లెతల కౌగిళ్ళ నిదివో॥